# విజయం
అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

పేజీలు : 08

శుక్రవారం /జూన్ 23 / 2023

https://vijayamdaily.com




# భట్టి విక్రమార్కను కలిసిన పొంగులేటి

## రాష్ట్రంలో హాట్ టాఫిగ్‌గా మారిన ఇద్దరు నేతల కలయిక

- **పొంగులేటి కాంగ్రెస్‌లోకి రావడాన్ని సీఎల్పీ నుంచి స్వాగతిస్తున్నాం: భట్టి**
- **బీఆర్ఎస్ ను తరిమేందుకు నాలుగు అడుగులు వెనక్కేస్తా: పొంగులేటి**
- **కలిసి పనిచేస్తే అధికారం ఖాయం: దామోదర్ రెడ్డి**



(నకిరేకల్/ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్) సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మంగళవారం వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురికాగా, ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ఉదయం 10.30గంటలకు నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలంలో వివరాలు 02లో..

# 'పీపుల్స్ మార్చ్'తో రాజకీయ సునామీ

- భట్టి, రేవంత్ రెడ్డి పాదయాత్రతో పెరిగిన కాంగ్రెస్ గ్రాఫ్
- కారు దిగేందుకు, పువ్వును వదిలేందుకు సిద్ధమవుతున్న నాయకులు
- ప్రత్యామ్నాయంగా మారిన హస్తం పార్టీ
- కర్నాటకలో గెలుపు, భట్టి పాదయాత్రతో కాంగ్రెస్‌లో నయా జోష్



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్) కూల్ కూల్‌గా సాగుతున్న తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ వెదర్ ను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తమ పాదయాత్రతో ఒక్కసారిగా మార్చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తన పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో రాష్ట్రంలో రాజకీయాలు హాట్ హాట్‌గా మారాయి అనడంలో సందేహమే లేదు. కేసీఆర్‌ను కొట్టేదేవరూ?? నిలిచేదేవరూ?? అని అనుకుంటున్న తరుణంలో సీఎల్పీనేత చేపట్టిన పాదయాత్ర ప్రత్యామ్నాయ శక్తిగా నిలిచింది. రేవంత్ రెడ్డి పదునైన మాటల తూటాలు, మండుటెండల్లో సాహసోపేతంగా, ప్రాణాలను మిగతా 6లో..

# అమరవీరుల ఉద్యమ స్ఫూర్తి అద్భుతం

- **అమరవీరుల త్యాగాలు అజరామం-ఘన నివాళి**
- **కేసీఆర్ నాయకత్వంలో అపూర్వ ప్రగతి**
- **బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు** మిగతా 7లో..



# దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది వేడుకలా..?

- **ఇచ్చిన హామీలు అమలేది**
- **ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమాలు**
- **వేల కోట్ల ప్రజా దనం వృధా**
- **మాజీ పార్లమెంటు సభ్యులు వి హనుమంత్ రావు**
- **జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం**

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనం వృధా చేస్తుందని మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు మండిపడ్డారు. ఏఐసీసీ, టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ సెంటర్లో బీఆర్ఎస్ చేస్తున్న దశాబ్ది ఉత్సవాలను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మాజీ పార్లమెంటు సభ్యులు వీహెచ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునిత రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను దగా చేసిన బీఆర్ఎస్ కు దశాబ్ది ఉత్సవాలు చేసే అర్హత లేదని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల నుండి తెలంగాణను దగా చేస్తుందని విమర్శించారు. ఉద్యమ లక్ష్యాలను నెరవేర్చకుండా ఉత్సవాలు చేసుకోవడం సిగ్గు చేటని ఆరోపించారు. ఉత్సవాల పేరుతో పార్టీ ప్రచార కార్యక్రమాలు చేసుకుంటుందని వేలకోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. బంగారు తెలంగాణ అని చెప్పి అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు.అనంతరం మాజీ పార్లమెంటు సభ్యులు వీహెచ్ మిగతా 6లో..



# భట్టి విక్రమార్కను కలిసిన పొంగులేటి



**మొదటి పేజీ తరువాయి..**

పాదయాత్ర శిబిరం వద్దకు వచ్చిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తన సోదరుడు, ఆయన వర్గీయులతో కలిసి భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, తిరిగి పాదయాత్ర చేయాలని ఆకాంక్షించారు. మండుటెండలో పాదయాత్ర చేస్తున్నందుకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ అంశాలు కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు బెల్లయ్య నాయక్, రాంచందర్ నాయక్, పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, వడ్డె నారాయణరావు, శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమ నాయకుడు పిడమర్తి రవి, తాళ్ళూరి బ్రహ్మయ్య, మాజీ ఎమ్మెల్యే వెంకయ్య తదితరులు హాజరైయ్యారు.

### హాట్ టాఫిక్‌గా మారిన ఇద్దరి కలియక

కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పాదయాత్ర శిబిరం వద్ద చికిత్స పొందుతున్న సీఎల్పీనేత భట్టి విక్రమార్కను కలవడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఒక్కసారిగా హాట్ టాఫిక్ గా మారిపోయింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో చేరతారు అనే ప్రశ్నకు సమాధానం దాదాపుగా దొరికినట్లే కనిపించింది. అయిన కాంగ్రెస్ పార్టీలో చేరతానని అధికారికంగా చెప్పడం లేదు కానీ, ఆయన మాటల్లో అంతరార్థం స్పష్టంగా అర్థమవుతోంది. దీంతో నెలల తరబడి కొనసాగుతున్న ఉత్కంఠకు పొంగులేటి తెరదింపారనే చెప్పాలి. అయితే బుధవారం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కలవడం పార్టీలోకి ఆహ్వానించడం, గురువారం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వయంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలవడంతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నట్లుగానే తెలుస్తోంది. రాజకీయాలపై చర్చించిన ఆ ఇద్దరు పార్టీలో చేరికల విషయంపై మాట్లాడారు. ఎక్కడ బహిరంగ సభను నిర్వహించాలి, ఏ సమయంలో నిర్వహించాలనే విషయంపై సర్వత్ర చర్చ జరుగుతున్నప్పటికి ఆ రోజున ఎంత మంది పొంగులేటితో కలిసి పార్టీలో చేరతారో అనే అంశం ప్రజలను ఉత్కంఠగా మార్చేసింది.

### సీఎంను ఓడించేందుకు నాలుగు మెట్లు దిగిపోవడానికి సిద్ధం: పొంగులేటి

టిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను, కష్టాలను తెలుసుకొని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎర్రటి ఎండను, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరిట వంద రోజుల్లో 1150 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకి ముందుగా శుభాకాంక్షలు చెబుతున్నామని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఎర్రటి ఎండలో నడవడం వల్ల వడదెబ్బకు గురై అస్వస్థత చెందిన భట్టిని పరామర్శించడానికి రావడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రజల కలలు నెరవేరాలంటే ఎవరితో సాధ్యమో అందరికీ తెలుసు. ఆ కలలు నెరవేర్చడానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్ర నూటికి నూరు శాతం విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. సీఎం కేసీఆర్ మాయ మాటలతో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రజలకు నెరవేర్చలేదు. ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ తోనే సాధ్యం. 100శాతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోని వ్యక్తి కేసీఆర్.. తెలంగాణ అమరవీరుల విషయంలో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను కూడా అమలు చేయని కెసిఆర్, ఇచ్చిన వాగ్దానాలు హామీలు అమలు చేయకుండా దగా చేసిన కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు క్షమించరన్నారు. చేరికల సమయంలో మా మధ్య సీట్లు ఒప్పందం లేదు... కేసీఆర్ ఓటమే లక్ష్యంగా ఐక్యతతో పని చేస్తామన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరిక విషయమై పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎవరిని తీసుకోవాలో.. వద్దో నేను చెప్పే వ్యక్తిని కాదని, పార్టీకి ఏది మంచిదో..? ది చెడ్డదో వాళ్లకు తెలుసన్నారు. పార్టీలో చేరికల విషయం వాళ్లే తెల్చుకుంటారని తెలిపారు.

### అందరు కలిసి పనిచేస్తే విజయం తథ్యం: దామోదర్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్న ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి దామోదర్ రెడ్డి తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఆస్వస్థత గురైన భట్టి విక్రమార్కకి డిహైడ్రేషన్ కావడం వల్ల వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని చేసిన సూచన మేరకు పాదయాత్రకు రెండు మూడు రోజులు విరామం ఇవ్వాలని ఒత్తిడి చేశాను. భట్టి విక్రమార్క ఆరోగ్యంగా కోలుకున్న తర్వాత సూర్యాపేటలో పాదయాత్ర కొనసాగుతుంది. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఏమి చేయలేదు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యం అందరిది. అందుకోసం ఐక్యంగా పనిచేసీ అధికారంలోకి తెస్తామన్నారు.

## పొంగులేటి కాంగ్రెస్‌లోకి రావడం ఆహ్వానిస్తున్నాం : భట్టి



కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సంపదను దోపిడి చేస్తున్న బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి, తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కలలు లక్ష్యాలు నెరవేర్చడానికి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం వల్లనే ప్రజల జీవితాలు మార్పు వస్తుందని గ్రహించిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ లోకి రావాలని తీసుకున్న నిర్ణయాన్ని సి ఎల్ పి పక్షాన స్వాగతిస్తూ, ఆహ్వానిస్తున్నామని అన్నారు. సోనియా గాంధీ ఆశించిన తెలంగాణ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించాలని శ్రీనివాసరెడ్డిని ఆయన మిత్ర బృందాన్ని కోరుతున్నామని తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో ఉండటం వల్ల నిన్నటి రోజున రేవంత్ రెడ్డి ఇతర సీనియర్ నాయకులతో కలిసి శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లలేకపోయానన్నారు. పాదయాత్రలో స్వల్ప అస్వస్థత గురైన విషయం తెలుసుకున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించడానికి వచ్చారని, అందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశం అయినా తర్వాత పార్టీలో చేరికలు, పాదయాత్ర ముగింపు సభ తేదీ ప్రకటన ఉంటుందన్నారు. ఏఐసీసీ నిర్ణయం మేరకు భారీ బహిరంగసభలు ఉంటాయని, ఖమ్మం సభా ద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజలకు సందేశం, భరోసా ఇస్తామని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలతో మమేకమై కార్యక్రమాలు నిర్వహించే వారిని ఎఐసిసి చేసే సర్వే ఆధారంగా గెలిచే వారికే టికెట్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడమే మా ఏకైక లక్ష్యం.. అదే మా ప్రధమ ప్రాధాన్యత అని అన్నారు.

## కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలుగా ప్రభావతి రెడ్డి

**ఏన్కూరు జూన్ 22 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ప్రభావతి రెడ్డి నియమితులయ్యారు. గురువారం ఖమ్మం సంజీవరెడ్డి భవన్లో జరిగిన మహిళా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రభావతి రెడ్డిని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు నుండి నియామకపు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభావతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి



కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పోరేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్, సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్, వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436

# అమరవీరుల త్యాగఫలంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

- అమరవీరుల త్యాగఫలం మరవలేనిది
- జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజు
- ఖమ్మం జడ్పీహాల్‌లో ఘనంగా అమరవీరుల సంస్మరణ సభ



**ఖమ్మం, జూన్ 22(విజయం న్యూస్):**

అమరుల త్యాగఫలంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసి, అమరుల సంస్మరణ తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, సభ్యులు ఏకగ్రీవంగా బలపరిచారు. అనంతరం కార్యక్రమంలో అమరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మాట్లాడుతూ, తొలి, మలి, తుదిదశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక మంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని, వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు. 1969 లో ఉవ్వెత్తున వచ్చిన ప్రజా ఉద్యమం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష ప్రజలలో ఉన్నప్పటికీ, దానికి ఒక వేదిక కల్పించి 2001 లో ఉద్యమాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారని, 14 ఏళ్లపాటు శాంతియుతంగా ఉద్యమ పందాతో ముందుకు తీసుకొని వెళ్లారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యారని, యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని, ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర శాశ్వతంగా నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అమరుల త్యాగంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత 20 రోజులుగా వివిధ శాఖల నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను, వచ్చిన మార్పులను వివరిస్తూ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నామని ఆయన తెలిపారు. మహాత్మా గాంధీని స్ఫూర్తిగా తీసుకొని మలిదశ స్వరాష్ట్ర సాధన పోరాటాన్ని అహింసా పద్ధతిన చేపట్టినట్లు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పునాది అయిన అమరవీరులను ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకొని వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని ఆయన తెలిపారు. జిల్లాలో రాష్ట్ర సాధన కోసం 8 మంది ప్రాణాలకు సైతం లెక్కచేయ కుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని, వీరి త్యాగాలను గుర్తిస్తూ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సహాయం, అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాలకు ఆసరాగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, అమరుల ఆశయాల సాధన దిశగా మనమంతా కృషి చేయాలని, వారి ఆశయాలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ఆ దిశగా రాష్ట్ర ప్రయాణం జరగాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ ఆకాంక్ష లను, అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ అద్భుత పాలన సాగుతుందని అన్నారు. 14 సంవత్సరాల పాటు సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాల వారు పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో విద్యార్థులు నిప్పు కనికల్లాగా పాల్గొని పోరాడారని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అర్పించారని, ఒంటిపై నిప్పుతో కాలుతున్నప్పటికీ శ్రీకాంతాచారి జై తెలంగాణ నినాదం పలికారని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగఫలం అని, అనేక మంది ఉద్యమకారులు చేసిన త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని, వీరి త్యాగాలను మనం నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు ఐకమత్యంతో కృషి చేయాలని ఆయన తెలిపారు. అనంతరం జిల్లాలోని అమరవీరుల కుటుంబాల వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు, అమరవీరుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఆర్యూబీ కోసం ఎంపీ నామ అవిశ్రాంత కృషి

- రైల్వే మంత్రికి, జీఎం కు లేఖలు
- సానుకూల స్పందన
- నామకు కేంద్ర రైల్వే మంత్రి సమాధానం



**ఖమ్మం, జూన్ 22(విజయం న్యూస్):**

మధిరలో రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యూబీ) నిర్మాణానికి బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు చేస్తున్న కృషి సత్ ఫలితాలను ఇస్తోంది. ఈ విషయమై ఎంపీ నామ పలుమార్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు , రైల్వే జనరల్ మేనేజర్ కు లేఖలు రాయడంతో పాటు ఢిల్లీలో స్వయంగా రైల్వే మంత్రిని కలసి, పలు దఫాలుగా చర్చించడం జరిగింది. మధిరలో రైల్వే అండర్ బ్రిడ్జి ఆవశ్యకతను వివరించగా రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు ఎంపీ నామకు ఈ విషయమై సమాధానం ఇస్తూ తాజాగా లేఖ పంపడం జరిగింది. మధిర టౌన్‌లో ఖమ్మం–విజయవాడ రూట్‌ల మధ్యలో మూసి ఉన్న రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్యూ బీ) నిర్మాణం గురించి ఆ ప్రాంతానికి చెందిన వారు పదే పదే అనేక ప్రాతినిధ్యాలు ,పిటిషన్‌లను అందజేశారని నామ కేంద్ర మంత్రికి తెలిపారు. మధిర పట్టణం ఖమ్మం జిల్లాలోని ఒక పురాతన చారిత్రక పట్టణమని, 35,000 కంటే ఎక్కువ జనాభాను కలిగి ఉన్న మధిర, కృష్ణా జిల్లా (ఆంధ్రప్రదేశ్)కి సరిహద్దుగా ఉందన్నారు.కాగా టౌన్ సెంట్రల్ ప్లేస్‌లో ట్రాఫిక్ రద్దీని అధిగమించడానికి, రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మించిన తర్వాత పాత సెంట్రల్ రైల్వే గేట్ మూసివేయడంతో పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నామ కేంద్ర మంత్రికి తెలియజేశారు. రైల్వే ట్రాక్ దాటేందుకు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారన్నారు.వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, వ్యాపారులు, సాధారణ పాదచారులు మొదలైన వారికి ఇది ప్రధాన సమస్యగా మారిందన్నారు. కేవలం రైల్వే ట్రాక్‌ను దాటడం కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తుండడంతో ఆర్యూబీ నిర్మాణానికి పెద్ద ఎత్తున వినతులు వచ్చాయని నామ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కష్టాల దృష్ట్యా మూసి వేసిన రైల్వే గేట్ వద్ద ఆర్యూబీ నిర్మాణానికి ప్రాధాన్యతా ప్రాతిపదికన ఈ విషయంలో సానుకూలమైన వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ నామ తాజాగా కేంద్ర మంత్రికి రాసిన లేఖలో కోరారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక వారి ఆధ్వర్యంలో యోగ డే ఉత్సవాలు

**బూర్గంపహాడ్, జులై 22(విజయం న్యూస్)**

స్థానిక ఐటిసి అనుబంధం సంస్థ అయినా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక వారి ఆధ్వర్యంలో బుధవారం నాడు ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా ఉచిత యోగ శిక్షణ కేంద్రాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రాచలపాక అధ్యక్షులు టి సూర్య భాస్కర్ రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి ప్రముఖ యోగ గురువు సంగీతగారు హాజరై యోగాలోని అస్త్రాలను వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది. సారపాక, భద్రాచలం నుండి దాదాపుగా 100 మంది యువకులు మహిళలు, పురుషులు పాల్గొని వివిధ యోగ అస్త్రాలను సాధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డా. విజయ్ కుమార్, సాయిరాం, మరడాన శ్రీనివాస్, చాంద్ భాషా, సత్యనారాయణ పాల్గొన్నారు



## నవోదయ ఫలితాల్లో ఏన్కూరు విద్యార్థుల ప్రతిభ

**ఏన్కూరు జూన్ 22 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశానికి గాను జరిగిన ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఏన్కూరు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఏన్కూరులోని శ్రీ సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన కొత్తపల్లి నాగ ప్రవీణ్, అనే విద్యార్థి నవోదయ సీటు సాధించాడు. ఇదే పాఠశాల నుంచి గతంలో పలువురు విద్యార్థులు నవోదయ సీట్లు సాధించారు. నవోదయ సీటు సాధించిన కొత్తపల్లి ప్రవీణ్ ను, పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్ర రెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు. టిఎల్ పేటకు చెందిన కూచిపూడి ఆశ్లేష అనే విద్యార్థిని నవోదయ సీటు సాధించింది.ఏన్కూరు కు చెందిన పాముల లాస్య అనే విద్యార్థిని కూడా నవోదయ సీటు సాధించింది. ఇద్దరు విద్యార్థినిలు ఖమ్మంలో శిక్షణ తీసుకున్నారు. సీట్లు సాధించిన విద్యార్థులను గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందించారు.



## చిన్నారులను దీవించిన కాంగ్రెస్ నాయకులు మట్టా రాగమయి

**తల్లాడ జూన్ 22 (విజయం న్యూస్)**

తల్లాడ మండలంలోని (రెడ్డిగూడెం) కొడవటిమెట్ట గ్రామానికి చెందిన కాంపెల్లి లక్ష్మణ్, కరుణ కుమారి దంపతుల కుమార్తెలు రమ్యశ్రీ, రేష్మిత ఓనీల అలంకరణ వేడుక గురువారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మాజీ సర్పంచ్ పైడిపల్లి రవి, నాయకులు దుండేటి వీరారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, వడ్డే రామారావు, మర్సకట్ల బాబు, యుగేందర్ పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల స్మరణ వేడుకకు హాజరైన బూర్గంపాడు మండల జడ్పీటీసి శ్రీలత

**బూర్గంపహాడ్, జులై 22(విజయం న్యూస్)**

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ కార్యాలయం నందు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు అధ్యకతన జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నందు అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి, మొక్కలు నాటి నివాళులు అర్పించన బూర్గంపాడు మండల జడ్పిటిసి కామారెడ్డి శ్రీలత, వారితో పాటు, మణుగూరు జెడ్పిటిసి పోషం నరసింహారావు పాల్వంచ జడ్పిటిసి వాసుదేవరావు, దమ్మపేట జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు,అశ్వరావుపేట జడ్పిటిసి వరలక్ష్మి,జూలూరుపాడు జడ్పిటిసి కళావతి,చుంచుపల్లి ఎంపీపీ శాంతి, సీఈఓ,డిప్యూటీ సీఈఓ తదితరులు పాల్గొన్నారు.




## దళపతికి డాక్టరేట్

**ఏన్కూరు జూన్ 22 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా ఏనుకూరు మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన దళపతి రామరాజు చారిటబుల్ ట్రస్ట్ (డి ఆర్ ఆర్) చైర్మన్ దళపతి భువనేశ్వర్ రాజు అందించిన సేవలకు గాను డాక్టరేట్ అందుకున్నారు. బుధవారం రాత్రి హైదరాబాదులోని బిర్లా ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో చికాగో విశ్వవిద్యాలయం వారు మనం ఫౌండేషన్ ద్వారా ఈ డాక్టరేట్ ను అందించారు. గత మూడేళ్ల క్రితం డి ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా ట్రస్ట్ చైర్మన్ భువనేశ్వర్ రాజు భద్రాచలం వరద ముంపు గ్రామాలకు పలు సేవలను అందించారు. పలు పాఠశాల ల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు.వృద్ధాశ్రమాలకు దుస్తులు నిత్యావసర సరుకులు అందించారు. గోశాలలకు పలు సౌకర్యాలు కల్పించారు. గత మూడేళ్ల నుండి ట్రస్టు ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన చికాగో యూనివర్సిటీ వారు మనం ఫౌండేషన్ ద్వారా డి ఆర్ ఆర్ చైర్మన్ భువనేశ్వర్ రాజు కు డాక్టరేట్ ప్రధానం చేశారు. కౌన్సిల్ మెంబర్ రామకృష్ణ షా, మనం ఫౌండేషన్ చైర్మన్ చక్రవర్తి,డాక్టర్ ప్రసాద్, దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరులకు నివాళులు

**ఏన్కూరు జూన్ 22 (న్యూస్ న్యూస్)**

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు రోజైనా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అమరులకు నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఎం ఈ ఓ దుగ్గిరాల జయరాజు, డాక్టర్ జి సుబ్బారావు, సూపరిండెంట్ కృష్ణ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ముసలిమడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలకు మౌలిక వసతుల కల్పన

### రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో ముసలిమడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దాదాపుగా రు. 4.9 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తి

**బూర్గంపహాడ్, జులై 22(విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ ఆఫ్ఇన్ భద్ర సారపాక వారి ఆధ్వర్యంలో రోటరీ గ్రామ వికాస్ కార్యమములో భాగంగా ముసలిమడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో దాదాపుగా రు. 4.9 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా పాఠశాల ప్రహరీ గోడ అభివృద్ధి, గ్రౌండ్ లెవెల్ నుండి ఎత్తు పెంపు, మంచినీటి సదుపాయం కల్పన, డ్రైన్ సిస్టం అభివృద్ధి, పాఠశాల భవనాలకు రంగులు కల్పించుట జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిసి యూనిట్ హెడ్ రో. సిద్ధార్థ మహంతి పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రోటరీ అధ్యక్షులు టి సూర్య భాస్కర రావు, కార్యదర్శి డా. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రోటరీ చేస్తున్న విశిష్ట సేవలను గురించి మండలంలోని పాఠశాలలలోని చేసిన అభివృద్ధిని గురించి కొనియాడారు. తదుపరి రోటరీ అధ్యక్షులు రోటరీ టి సూర్య భాస్కర రావు మాట్లాడుతూ దాతలు ఐటీసీ పిఎస్‌పిడి యాజమాన్యానికి,యూ వి రావు కి,దుర్గ ప్రసాద్ కి, వేంకటేశ్వర రావుకి, ఏసోబ్‌కి ఈ కార్యక్రమనికి సహకరంచిన ప్రతి ఒక్కరికీ తన కృత్జ్ఞతలను తెలిపారు. రోటరీ క్లబ్, దాతలు, గ్రామ సర్పంచ్ సహాయ సహకారాలతో పాఠశాలలో నీటి సదుపాయం మెరుగుపడిందని, పాఠశాల యొక్క గేట్లు హైవే వైపు నుండి గ్రామం వైపు పెట్టడం వల్ల పిల్లల యొక్క సేఫ్టీ పెరిగిందని, డ్రైనేజ్ సిస్టమ్ అభివృద్ధి చేయడం వల్ల వర్ష కాలంలో కూడా తరగతులకు ఆటంకం కలగదని, ప్లే గ్రౌండ్ ఎత్తు పెంచడం వల్ల పిల్లలు మరింత బాగా ఆడుకోవడానికి దోహదపడుతుందని, పాఠశాల భవనాలకు రంగులు వేయడం వల్ల గ్రామంలోని పాఠశాలకు కొత్త కళ ఏర్పడిందని తెలిపారు. ముసలిమడుగు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రోటరీ గ్రామ వికాస్ కార్యక్రమంలో భాగంగా ముసలిమడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలను ఎంపిక



చేసినందుకు రోటరీ అధ్యక్ష కార్యదర్శులకు, ఐటీసీ యజమానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి డా. విజయ్ కుమార్, సాయిరాం, మరాదన శ్రీనివాస్, ఎన్ సత్యనారాయణ, పాకాల దుర్గ ప్రసాద్, సుధాకర్ రెడ్డి, బసప్ప రమేష్,మహేష్ రెడ్డి, ప్రసాద్, ఏసొబ్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్ సాయి, ముసలిమడుగు గ్రామ సర్పంచ్ వెంకట రమణ, ఉప సర్పంచ్, మోరంపల్లి బంజార ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ముసలి మడుగు ప్రాథమిక ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్, ముసలి మడుగు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర వారి ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**బూర్గంపహాడ్, జులై 22(విజయం న్యూస్)**

ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి చెందిన నరసింహ రావు ఐటీసీ గెస్ట్ హౌస్ నందు పూల్ కార్ డ్రైవర్‌గా పని చేస్తుంటారు. గత కొంతకాలంగా వెన్నుపూస నొప్పితో బాధపడుతున్నా నరసింహ రావు, హైదరా బాద్ లో హాస్పిటల్ లో శాస్త్ర చికిత్స చేయించుకొని కుటుంబ పోషణ బాధ్యత భారంగా మారటంతో రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రను సంప్రదించారు. రోటరీ




అధ్యక్షులు టి సూర్య భాస్కరరావు, కార్యదర్శి డా. విజయ్ కుమార్, కుటుంబ పోషణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష రూపాయలను రోటరీ తరపున ఫండ్స్‌ను రైస్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిసి పిఎస్పీడీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతి పాల్గొని చెక్ ను నరసింహ రావుకు అందజేశారు. తదుపరి రోటరీ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు టిఎస్ భాస్కరరావు మాట్లాడుతూ నరసింహ రావు త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, దాతలు ముందుకు వచ్చి వారికి సహాయం చేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమానికి రోటరీ కార్యదర్శి డా.విజయ్ కుమార్, చెంగల్ రావు, సాయిరాం, మరదన శ్రీనివాస్, చాంద్ బాషా, సత్యనారాయణ, నరసింహ రావు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్ల వితరణ

**బూర్గంపహాడ్, జులై 22(విజయం న్యూస్)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం స్థానిక ఐటిసి అనుబంధ సంస్థ అయిన రోటరీ క్లబ్ ఇన్ భద్ర, సారపాక వారి ఆధ్వర్యంలో బూర్గంపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలైన జెడ్.పి.టి.ఎస్ సారపాక, నగినేనిప్రోలు,బూర్గంపహాడ్ బాలికల పాఠశాల, మోరం పల్లి బంజర్, నకిరిపేట పాఠశాలలో చదువుతు సుధీర్ఘ ప్రాంతాల నుండి పాఠశాలకు వస్తున్న బాలికలకు వీల్స్ ఆన్ చేంజ్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి బాలికలకు (50), బాలురకు (5) ఉచితంగా సైకిలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయదాతగా కాంటేర్ స్టిల్స్ యాజమాన్యం నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐటిసి పిఎస్పీడీ యూనిటెడ్ హెడ్ సిద్ధార్థ మహంతి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదుపరి రోటరీ చేస్తున్న విశిష్ట సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు టి సూర్య భాస్కరరావు, కార్యదర్శి డా. విజయ్ కుమార్,గన్నవరపు రాజశేఖర్,జే కే దాస్, సాయిరాం, మారదన శ్రీనివాస్,ఎన్ సత్యనారాయణ, బసప్ప రమేష్, దుర్గ ప్రసాద్, కెవివిస్ మురళి కృష్ణ, మహేష్ రెడ్డి, పి సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి,అరుణ్ సాయి ఫైమేకిన్ యూనిట్ హెడ్ రఘు, కంటేర్ స్టిల్స్ ప్రతినిధి టి. శ్రీనివాస్ యాదవ్, బీపీల్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రభుత్వ పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## వారు చేసిన త్యాగం ప్రజల గుండెల్లో పదిలంగా ఉంది

## ఖమ్మం కార్పోరేషన్ లో ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**ఖమ్మం, జూన్ 22(విజయం న్యూస్):** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని ఖమ్మం నగరం మయూరి సెంటర్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ లు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు చేపట్టిన సర్వ సభ్య సమావేశంలో నగర మేయర్ అమరుల సంస్మరణ తీర్మానం ప్రవేశపెట్టగా, సభ్యులందరు ఏకగ్రీవంగా బలపరిచారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, సభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారు చేసిన త్యాగం ప్రజల గుండెల్లో పదిలంగా ఉందన్నారు. దశాబ్ది వేడుకల్లో గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పించేందుకు హైదరాబాద్ నడి బొడ్డున హుస్సేన్ సాగం తీరంలో నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నాంను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభోత్సవం చేస్తున్నారని అన్నారు. ఆత్మ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో పాలన పగ్గాలు అందుకున్న ఉద్యమనేత కేసీఆర్ సర్కారు అమరుల కుటుంబాలకు అడుగడుగునా అండగా నిలుస్తూ ఆసరా నిస్తున్నదన్నారు. రాష్ట్ర సాధన కోసం



ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలను రాష్ట్రం ఏర్పాటైన రెండేండ్లలోనే అక్కున చేర్చుకుందని, అమరుల కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిన విషయం గుర్తు చేశారు. 2016 జూన్ 2న రాష్ట్రం రెండో అవతరణ రోజునే దీన్ని పూర్తి చేసిందని, అమరుల కుటుంబ సభ్యుల్లో కొందరికి చదువు, వయసు వంటి నిబంధనల్లో అనేక సడలింపులు ఇచ్చి ఉద్యోగాలను కల్పించిందన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర సాధన కోసం సాగిన పోరులో అసువులు బాసిన అమరులకు ప్రతి సందర్భంలోనూ ప్రభుత్వం స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తున్నదన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపేలా సాగుతున్న పాలనపై అమరుల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలతో కూడిన ఉద్యమ ట్యాగ్‌లైన్‌ను పరిపూర్ణం చేస్తూ సాగుతుండడంపై నేడు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించుకోవడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో చివరి రోజు గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో, వాడవాడలా అమరులకు ఘనంగా నివాళులర్పించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అంతటా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జూన్ 2 నుండి ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ఒకో శాఖలో సాధించిన ప్రగతి, అభివృద్ధి గురించి ప్రజల్లో వివరిస్తున్నట్లు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్గిస్తున్నట్లు ఆయన అన్నారు. ఎందరో అమరుల త్యాగఫలం నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని ఆయన తెలిపారు. అహింసాయుతంగా రాష్ట్ర సాధనకు అన్ని వర్గాల వారు ఉద్యమం చేశారన్నారు. అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరు పునరంకితులై రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, 4 కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ జరిగినట్లు తెలిపారు. సమైక్యాంధ్ర లో అన్ని రంగాల్లో వెనుకబడ్డ తెలంగాణ, రాష్ట్ర ఏర్పాటుతో అనతికాలంలోనే అన్ని రంగాల్లో ఊహించని అభివృద్ధి తో దేశంలో ఆదర్శ రాష్ట్రంగా మారిందన్నారు. తెలంగాణ వస్తే, అంధకారమని, నక్సలిజం బలపడుతుందని, అన్ని రంగాల్లో వెనుకబడిపోతుందని అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ, అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. కోతల్లేని 24 గంటల విద్యుత్, దేశానికే ధాన్య భండారంగా, ఆంధ్రప్రదేశ్ ను వెనక్కినెట్టిన తీరులో రాష్ట్ర పరిపాలనను అద్దం పడుతుందన్నారు. అమరుల ఆకాంక్షల మేరకు రాష్ట్ర పాలన సాగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ఉద్యమకారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి వంద కుటుంబాలు రాజీనామా



**తల్లాడ జూన్ 22 (విజయం న్యూస్)** కామేపల్లి మండలం బండిపాడు, రాయగూడం రుక్కి తండా గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో రాజీనామా చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోరం కనకయ్య బాటలో పయనిస్తామని తిరిగి కోరం కనకయ్య ని ఎమ్మెల్యేగా గెలిపించు కొని మా గ్రామాలను అభివృద్ధి పరచుకుంటామని, ప్రకటించారు. ఎమ్మెల్యే బానోత హరి ప్రియ,భర్త హరి సింగ్ ఒంటెద్దు పోకడలతో విసిగి వేసారి పోయామని, వాళ్లు కేవలం వాళ్ల వ్యక్తిగత అభివృద్ధి కోసమే పాటు పడ్డారని, గతంలో కోరం కనకయ్య చేసిన అభివృద్ధి తప్ప మాకు ఎవరు చేసింది ఏమీ లేదని నిలదీశారు. కామేపల్లి మండలంలోమేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో రోజు రోజుకు రాజీనామాల పర్వం కొనసాగుతోంది.



## మూఢనమ్మకాలపై అవగాహన కల్పించిన ఎస్సై సురేష్

**తల్లాడ జూన్ 22 (విజయం న్యూస్)**

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం సాయంత్రం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఎస్.ఐ. పి.సురేష్ ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కళాజాతలో ఎస్సై పి.సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది ప్రజలు క్షుద్ర పూజలు, బాల్యవివాహాలు, సైబర్ నేరాలు, మాధకద్రవ్యాలు, పేకాట, కోడిపందాలు, ఆన్లైన్ బెట్టింగులు, క్షణకావేశంలో హత్యలు వంటి నేరాలు బారిని పడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ సమాజంపై అవగాహన పెంచుకొని నేరల బారిన పడకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, ఎ.ఎస్.ఐ.సాంబశివరావు, బ్లూ కోర్టు కానిస్టేబుల్ బాలాజీ, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి, ఉపసర్పంచ్ శీలం ముత్తారెడ్డి, ఆంజనేయులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు



## పలు గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే సండ్ర

### పలువురు కుటుంబాలకు ఓదార్పు

**తల్లాడ జూన్ 22 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం రామానుజవరం గ్రామనికి చెందిన నిమ్మకాయల నాగ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించాడు. శుక్రవారం దశదిన కార్యక్రమంకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై, నాగశ్రీను చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు హోర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ముద్దునూరు గ్రామానికి చెందిన కుర్నవల్లి సోసైటీ డైరెక్టర్ దేవరపల్లి నారాయణ గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నారాయణ భౌతిక గాయాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులు హోర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## సీసీ రోడ్డు నిర్మాణంకు ఎంపీపీ దొడ్డ శంకుస్థాపన

**తల్లాడ జూన్ 22 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం బాలపేట గ్రామంలో గౌరవ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి సుమారు నాలుగు లక్షల రూపాయల వ్యయంతో 70 మీటర్ల పొడవుతో సీసీ రోడ్డు నిర్మాణంకు గురువారం ఉదయం బాలపేట గ్రామంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సిసి రోడ్డు నిర్మాణం గొడ్ల వెంకటేశ్వర్లు ఇంటి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు జరగనున్నట్లు ఆయన తెలియజేశారు. ఇప్పటికే గ్రామంలో 90 శాతం రోడ్లు శాసనసభ్యులు వెంకట వీరయ్య సహకారంతో నిర్మించుకున్నట్లు ఆయన తెలియజేశారు.

# 'పీపుల్స్ మార్చ్'తో రాజకీయ సునామీ

(మొదటిపేజీ తరువాయి..)

సైతం లెక్కచేయకుండా సీఎల్పీనేత భట్టి విక్రమార్క చేస్తున్న పాదయాత్ర, నేనున్నానంటూ ప్రజలకు ఇస్తున్న భరోసా, మేమున్నామంటూ యువతకు చేస్తున్న భరోసా కాంగ్రెస్ తలెగరేసే విధంగా రాష్ట్రంలో నిలబడింది. మూడునాళ్ల ముచ్చటే ఈ పాదయాత్ర అంటూ హేళన చేసిన, వ్యతిరేక పవనాలు సృష్టించిన వెనుదిరగని, పట్టువదలని విక్కమార్కుడి పాదయాత్ర తెలంగాణ కాంగ్రెస్ గులామ్ చేసిన పరిస్థితి కనిపిస్తుంది.. అంతే కాకుండా పిపుల్ప్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చిందనే చెప్పాలి.. సీఎల్పీ నేత భట్టి చేపట్టిన పాదయాత్ర రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది అనే నమ్మకాన్ని కల్గించింది. అంతేకాకుండా ఈ పాదయాత్ర అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆదర్శంగా నిలిచింది.. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరికల సునామీ ఉండే



అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కారులో సీట్లు దొరకని నేతలు, ఇతర పార్టీల్లో అసంతృప్త నాయకులకు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఒక తిరుగులేని అవకాశంగా కనిపిస్తోంది. భట్టి పాదయాత్రతో హస్తం పార్టీ అధికారంలోకి వస్తోందనే విశ్లేషకుల అభిప్రాయాలు కూడా ఇందుకు తోడయ్యాయని తెలుస్తోంది. పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో.. కేసీఆర్ ఏకచ్ఛత్రాధిపత్య రాజకీయాలకు భరతవాక్యం పలికాడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. కాంగ్రెస్ ఎక్కడుందీ అన్న నోటినుంచే హస్తం పార్టీనే ఇంకా బలంగా ఉందని పించాడు భట్టి విక్రమార్క. కారులో ఉక్కపోతకు గురవుతున్న నేతలకు, భవిష్యత్ లేక, అవకాశాలు రాని ఇతర పార్టీ నాయకులు కాంగ్రెస్‌ను ఒక బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా నిలిపాడు. దీంతో కాంగ్రెస్‌లో చేరేందుకు నాయకులంతా ఆసక్తి చూపుతున్నారు. కేసీఆర్ మీద వ్యతిరేకత లేదన్న నోళ్లే... ఇప్పుడు పీపుల్స్ మార్చ పాదయాత్ర తరువాత.. కేసీఆర్ కు ఇంక కష్టమే అనిపించాడంలో భట్టి తిరుగులేని విధంగా సక్సెస్ అయ్యాడు. భట్టి విక్రమార్క ఎఫెక్ట్‌తో ఇప్పటికే కారు దిగి.. కమలంవైపు చూస్తున్న జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు సైతం కాంగ్రెస్‌లో చేరాలన్న క్లారిటీకి వచ్చేశారు. వీరేకాకుండా నల్లగొండ జిల్లాకు చెందిన ఒకరిద్దరు నాయకులు కూడా అధికార బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతారని టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటి వరకూ కాంగ్రెస్ కు దూరంగా ఉన్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి కూడా ఇప్పుడు మళ్లీ యాక్టివ్ అయ్యారు. కొంత కాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఆయన.. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీనే బెటర్ అని, తిరిగి సొంత ఇల్లు లాంటి కాంగ్రెస్ లో యాక్టివ్‌గా కనిపిస్తున్నారు. గతంలో విభిన్న కారణాలతో పార్టీని వీడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈ మధ్యనే బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా మళ్లీ కాంగ్రెస్ లో చేరేందుకు సిద్దమవుతున్నట్లు తెలుస్తోంది. గతంలో కాంగ్రెస్ బలహీనంగా ఉన్న మాట నిజమే.. అయితు విక్రమార్క పాదయాత్రతో తెలంగాణ రాజకీయ సమీకరణాలు సమూలంగా మారిపోయాయిన.. కాంగ్రెస్ అంటే.. ఇప్పుడు స్ట్రాంగ్ అండ్ స్ట్రెంత్ కలిగిన పార్టీగా మారిందని ఆయా నేతలే చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ కు ముందు.. వెనుక అనేలా మార్చేశారు. మొత్తం రాష్ట్ర రాజకీయ మంత్రాంగమంతా తన చుట్టూ తిరిగేలా చేసుకోవడంలో భట్టి తిరుగులేని విధంగా సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు. రాష్ట్ర ఇంఛార్జి మాణిక్ రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి ఇద్దరూ సీఎల్పీ బస వద్దకే వెళ్లి.. ఆయనతో పాటు చెట్టుకింద కూర్చుని సుమారు రెండున్నర గంటలపాటు.. చేరికలపై ఆయతో చర్చించడమే ఇందకు నిదర్శనం అని చెప్పుకోవచ్చు. ఏదేమైనా తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్ లో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిపోయారు.

## దగా పడ్డ తెలంగాణలో దశాబ్ది వేడుకలా..?



(మొదటిపేజీ తరువాయి..)

మాట్లాడుతూ..తొమ్మిది ఎండ్లల్లో తెలంగాణ ఏం సాధించిందని ఉత్సవాలు చేస్తున్నారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కేజీ నుంచి పీజీ ఉచిత నిర్బంధ విద్య అమలు చేయలేదని, ఫీజ్ రియంబర్స్మెంట్, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తానని మాయమాటలు చెప్పిన కేసీఆర్ ఇంతవరకు ఎందుకు అమలు చేయలేదో చెప్పాలన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, పోడు భూములకు పట్టాలు రైతు రుణమాఫీ, ముస్లిం, గిరిజన రిజర్వేషన్ లు ఇవ్వన్ని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి ఆత్మలు నేడు ఎంత గానో ఘోషిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తున్న సమయంలో పోలీస్ లకు కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట జరిగింది.దిష్టి బొమ్మ దహనం చేయకుండా పోలీస్ లు భారీగా మోహరించి నిరసన కారులను అడ్డుకున్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ పిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, కార్పొరేటర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకావత్ సైదులు,జిల్లా మైనారిటీ అధ్యక్షులు మూజహిద్ హుస్సేన్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవత్ శంకర్ నాయక్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు గడ్డికొప్పుల ఆనందరావు,బీసి సెల్ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు అబ్బాస్ బెగ్, నగర సేవాదల్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, డివిజన్ అధ్యక్షులు పాలకుర్తి నాగేశ్వరరావు, దాసరి పూర్ణచంద్రరావు, కళంగి కనకరాజు, దొడ్డ ప్రవీణ్, సయ్యద్ మహమూద్,కొర్ని శేఖర్, చలపతి, మూజహిద్, వీరయ్య గౌడ్, షేక్ వసీం,కామా అశోక్, బోజెడ్ల సత్యనారాయణ, కొలికపొంగు రమేష్,షేక్ రజి, పాష, నూకారపు వెంకటేశ్వర్లు, దారమల్ల భాస్కర్, సాదే శంకర్, గడ్డం వెంకటయ్య, కంచర్ల వెంకటేశ్వర్లు, నసీర్ పాష,భీమా రెడ్డి రమేష్,ఇబ్రహీం, గోపి నాయక్,రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, కొంటేముక్కుల నాగేశ్వరావు గారు, కిలారు వెంకట రమణ, పాపయ్య, గోవర్ధన్, బొడ తావుర్య, కృష్ణ, అనిల్, రమణ, నరేష్, ఆలస్యం సూరయ్య, శ్యామ్ లాల్, రియాజ్, నిఖిల్, యశ్వంత్, నాని, తదితరులు పాల్గొన్నారు

## కూసుమంచిలో పలువుర్ని పరామర్శించిన పొంగులేటి

(కూసుమంచి-విజయంన్యూస్):



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రాజుపేట బజార్, కూసుమంచి గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బజ్జూరి వెంకట రెడ్డి, సర్పంచ్ లు సూర్యనారాయణ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, భీష్మాచారి, సుధీర్ రెడ్డి, దామోదర్, చాట్ల సత్యనారాయణ, వీరా రెడ్డి, మల్సూర్, అభి, సుందర్ తదితరులు ఉన్నారు.




## క్రీడలు ఐక్యతను చాటుతాయి..

### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, జూన్ 22(విజయం న్యూస్):**

క్రీడలు ఐక్యతను చాటుతాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా ఒలింపిక్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఒలింపిక్ డే రన్‌ను కలెక్టర్ ప్రారంభించారు. సర్దార్ పటేల్ స్టేడియం నుండి చేపట్టిన ఒలింపిక్ పరుగును జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన కలెక్టర్, తాను కూడా క్రీడా జ్యోతిని చేతబూని ఒలింపిక్ రన్‌లో భాగస్వాములయ్యారు. సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యా%శీ%క్ బండ్ వరకు ఒలింపిక్ రన్ కొనసాగింది. విద్యార్థిని, విద్యార్థులు, క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఈ పరుగులో పాల్గొన్నారు. రన్ ముగింపు అనంతరం లకారం బండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలు దేశాల మధ్య వైషమ్యాలను తగ్గిస్తాయన్నారు. దేశాలుగా, మతాలుగా, భాషలుగా వేరుపడినప్పటికి, దేశాలను ఏకం చేయడానికి క్రీడలు ఒక సాధనంగా ఉపయోగపడతాయన్నారు. క్రీడలను ఒక వృత్తిగా తీసుకొని, కష్టపడి సక్సెస్ అయితే, అదే జీవనాధారం అవుతుందని ఆయన తెలిపారు. ఒలింపిక్స్ లో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్ లాంటి ఆటలు తీసుకుంటే, వ్యక్తిగతంగా ఒకే ఆటగాడు 5 నుండి 6 మెడల్స్ సాధించవచ్చని, ఈ దిశగా ప్రోత్సహించాలని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుండి స్ఫూర్తిని పొందాలని ఆయన తెలిపారు. ఒలింపిక్ రన్ ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించడానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి యం. పరంధామ రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ సభ్యులు క్రిస్టఫర్, రఘునందన్, ఎండి. మతీన్, సాంబమూర్తి, ఉప్పల్ రెడ్డి, జే. శ్రీనివాస్, ఆదర్శ్ కుమార్, కోచ్ లు, పిఇటి లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు
# కాంగ్రెస్ అండగా ఉంటాం

### ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి
### ఉద్యమకారులను సన్మానించిన టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



(కూసుమంచి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన మలిదశ ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టుకుంటుందని, వారిని కచ్చితంగా ఆదుకుంటామని, అండగా ఉంటామని పీసీసీ సభ్యులు, పాలేరు నియోజకవర్గ నాయకులు రాయల నాగేశ్వరరావు భరోసానిచ్చారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం క్రిష్టాపురం గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు చిన్నం సంగయ్య, మామిడి యల్లయ్య ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో నయాం నిజాం దోరను తరిమి కొట్టి సోనియమ్మ కలలు గాన్న బంగారు తెలంగాణను నిర్మించుకుందామని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాస్వామ్య బద్ద పాలనకు కృషి చేసి,ప్రతి ఒక్కరు కేసిఆర్ చేసిన మోసాలను పసిగట్టలని గుర్తు చేశారు, రాష్ట్రంలో రానున్నది మంచి రోజులే అని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు అధైర్య పడవద్దు అని అన్నారు, రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, పందిరి సత్యనారాయణరెడ్డి, బజ్జూరి దామోదర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాదావత్ నరేష్, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్, యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్, తదితరులు హాజరైయ్యారు.

**– తిరుమలాయపాలెంలో**

తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు, బానోతు రమేష్,పల్లి ఉపేందర్, రవీందర్ ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో నయాం నిజాం దోరను తరిమి కొట్టి సోనియమ్మ కలలు గాన్న బంగారు తెలంగాణను నిర్మించుకుందామని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. ప్రజాస్వామ్య బద్ద పాలనకు కృషి చేసి,ప్రతి ఒక్కరు కేసిఆర్ చేసిన మోసాలను పసిగట్టలని గుర్తు చేశారు, రాష్ట్రంలో రానున్నది మంచి రోజులే అని తెలంగాణ మలిదశ ఉద్యమ కారులు అధైర్య పడవద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, పోట్ల కిరణ్, లింగయ్య, ఎంపీటీసీ పాపా నాయక్, తిమ్మకపేట గ్రామ కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు, ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్, యూత్ కాంగ్రెస్ మండల కో ఆర్డినేటర్ బత్తుల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు సుమన్ రాజు చందు వంశీ మరియు తదితరులు పాల్గొన్నారు



## సీఎల్పీనేతను కలిసిన కూసుమంచి కాంగ్రెస్ నేతలు

(కూసుమంచి-విజయంన్యూస్)

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సీఎల్పీ లీడర్ మల్లు బట్టి విక్రమార్క తీవ్ర ఎండల వల్ల వడదెబ్బ తగిలి జ్వరంతో బాధపడుతున్న మల్లు భట్టిక్రమార్కని నకిరేకల్ నియోజకవర్గం కేతేపల్లి మండలం కేతేపల్లి గ్రామములో కలిసి కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగితెలుసుకున్నారు. ఆరోగ్యం కుదటపడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ నరేష్, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బెల్లి శ్రీశైలం తదితరులు హాజరైయ్యారు.



# టీపిసిసిఅధికార ప్రతినిధిగా కొరవి వెంకటరత్నం

### ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కూసుమంచి, జూన్ 22 (విజయం న్యూస్)

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన కొరివి వెంకటరత్నం నియామకం అయ్యారు. ఈ మేరకు బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. మొత్తం 22 మందితో కూడిన అధికార ప్రతినిధులను పీసీసీ నియమించగా, అందులో జక్కేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కొరివి వెంకటరత్నంను నియమించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మినీ గాంధీ భవన్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ తరపు న ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులైన హాఫీజుద్దీన్, కొరివి వెంకటరత్నం కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షోషల్ మీడియా కన్వీనర్ బెల్లంకొండ శరత్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ పిర్యా నాయక్, చిన్నం



సంగయ్య, పెంద్రా అంజయ్య, సాజీద్ పాషా, బెల్లంకొండ కిరణ్, కన్నెబోయిన నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

### వెంకటరత్నంను సన్మానించిన మాదవిరెడ్డి

ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొరివి వెంకటరత్నంని టీపీసీసీ అధికార ప్రతినిధి గా నియమించటం పట్ల రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాదవిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గురువారం వెంకట్ రత్నం ఇంటికి వెళ్లి వారికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. వెంకటరత్నం ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ స్థాయినుంచి జిల్లా కాంగ్రెస్ నాయకులుగా కాంగ్రెస్ పార్టీ కోసం సేవలు అందించారని, వెంకట్ రత్నం సేవలను గుర్తించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాలేరు ఎంపీటీసీ శీలం నాగమణి లచ్చయ్య, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, అద్దంకి చంద్రయ్య చారి, అద్దంకి కోటయ్య చారి, కూసుమంచి మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య,యువజన కాంగ్రెస్ నాయకుడు తైదల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఉద్యమ స్ఫూర్తి అద్భుతం

ఖమ్మం, జూన్ 22(విజయం న్యూస్):

తెలంగాణా అమరవీరుల ఉద్యమ స్ఫూర్తి అద్భుతమని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎంపీ నామ పత్రికా ప్రకటన విడుదల చేశారు. తెలంగాణా అమరవీరులకు నామ ఘనంగా నివార్పించారు. వారి ఆశయ సాధన కోసం పునరంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు. తరతరాలకు స్ఫూర్తినిచ్చేలా అమరవీరుల త్యాగాలను అజరామం స్మరించుకునేలా తెలంగాణా ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున అమర వీరుల స్మారక చిహ్నానాన్ని ఏర్పాటు చేయడం ఎంతో గర్వ కారణమన్నారు. జయశంకర్ సార్ ఆశించిన మహొజ్వల అభివృద్ధి తెలంగాణా కేసీఆర్ నాయకత్వంలో ఆవిష్కృత. మైందని అన్నారు. తెలంగాణా అన్ని రంగాల్లో దేశానికే రోల్ మోడల్ గా ఎదిగిందన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం తర్వాత అంతటి మహత్తరమైనది తెలంగాణ సాధన ఉద్యమమని అన్నారు. ఎంతో మంది బలిదానాలు ఫలితంగా, కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి చేసిన అలుపెరగని పోరాటం ఫలితంగా తెలంగాణా కల సాకారమైందన్నారు. కేసీఆర్ రాజనీతిజ్ఞతతో తెలంగాణా ఉజ్వల రాష్ట్రంగా చరిత్ర పుటల్లోకి ఎక్కిందని చెప్పారు. ప్రతి తెలంగాణా బిడ్డా ఉద్యమంలో భాగంగా గాండ్రించిందని అన్నారు. మలిదశ ఉద్యమం ఆవిష్కరించిన అపురూప ఘట్టాలెన్నో ఉన్నాయని అన్నారు.కేసీఆర్ దృఢ సంకల్పంతో తెలంగాణా ప్రజల చిరకాల వాంఛ నెర వేరిందన్నారు. తెలంగాణా అమరవీరుల స్ఫూర్తితో ఈ 9 ఏండ్లలో తెలంగాణా ను కేసీఆర్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చి దిద్దారని అన్నారు. పాలనా పగ్గాలు చేపట్టగానే అమరుల ఆశయాల కనుగుణంగా పాలన సాగిస్తూ, వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా నిలిచారని అన్నారు. ఆర్థిక సాయం అందించడంతో పాటు అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వడం,అవకాశాలు కల్పించడం జరిగిందని నామ చెప్పారు.



# ఇల్లు లేని పేదవారికి ఇల్లు, స్థలం ఇవ్వాలి

**గృహలక్ష్మి పథకం 3 లక్షల నుంచి ఐదు లక్షల పెంచాలి**
**రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం పది లక్షలు ఇవ్వాలి**
**నియోజకవర్గానికి 5 వేల ఇల్లు మంజూరు చేయాలి**
**విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, జూన్ 22 (విజయం న్యూస్):** జిల్లాలోని ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలు ప్రకటించిందని, 2022లో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, సంవత్సరకాలం పూర్తి కావస్తుందని డబుల్ బెడ్ రూమ్‌కు ప్రత్యామ్నాయంగా గృహలక్ష్మి పథకాలను కెసిఆర్ ప్రకటించారని అన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న క్రమంలో మార్గదర్శకాలు ఇచ్చారని, ప్రభుత్వం లబ్ధిదారులకు ఈ పథకాన్ని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకం కేవలం నాలుగు లక్షల మందికి వర్తించేలాగా ఉందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు వేలు ఇస్తామని ప్రకటించారని, ఇది ఏమాత్రం సరిపోదని కనీసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5000 ఇండ్లు మొదటి దశలో ఇవ్వాలన్నారు. దరఖాస్తులు స్వీకరించాలని అందులో కనీసం 5000 మందికి ఇవ్వాలని, ఈ పథకాన్ని దశలవారీగా అమలు చేయాలని, ప్రతి పేదవారికి ఇల్లు ఇచ్చేదాకా ఈ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు . ప్రభుత్వం ప్రకటించిన మార్గదర్శకాలు కొంత ఇబ్బందికరంగా ఉన్నాయని, ఈ పథకంలో మూడు లక్షల రూపాయలు ప్రకటించారని, ఈ పథకంలో పూర్తి సబ్సిడీ అని ప్రకటించారని దాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. గతంలో ఇందిరమ్మ పథకాలలో కొంత డబ్బులు కట్టే పరిస్థితి ఉండేదని తెలిపారు. 100 శాతం సబ్సిడీ ప్రకటించారని సంతోషమని అన్నారు. అయితే 3 లక్షల రూపాయలతో ప్రభుత్వం చెప్పే నమూనాతో డబుల్ బెడ్రూం ఇల్లు సాధ్యమయ్యే పని కాదని అన్నారు. ఏమీ లేని పేదవాడు సొంత ఆస్తి గాని ఎటువంటి ఆస్తిగా లేనివాడు ఇల్లు కట్టుకోవాలంటే 3 లక్షలతో సాధ్యమేనా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా అట్టహాసంగా, ఆర్భాటంగా డబుల్ బెడ్ రూములకు ఐదున్నర లక్షలు కేటాయిస్తేనే గతంలో ఇండ్లు పూర్తి చేయలేకపోయారని కట్టిన ఇండ్లు కూడా నాసిరకంగా ఉన్నాయని అన్నారు. 3 లక్షల్లో ఇల్లు సాధ్యం కాదని అర్థమైంది అన్నారు. పైగా ప్రకటించిన నాటికి ఇప్పటికి ధరలను పోలిస్తే బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్, కూలీల ఖర్చు అన్నిటికీ 40 శాతం పెరిగిందన్నారు. ఈ 3 లక్షల పథకం విజయవంతం కాదు అని అన్నారు. పది కాలాలపాటు ఇల్లు ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, అదేవిధంగా బిజేపీ ప్రభుత్వం గతంలో పేదలకు ఇల్లు కట్టిస్తామని ప్రకటించారని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇల్లు కట్టిస్తామని, జిల్లాలో ఏ ఒక్క ఇల్లు కూడా కట్టలేదని ఆరోపించారు. అందుకని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చేదాకా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని అన్నారు. మొత్తం 15 లక్షలు ఉంటే తప్ప రెండు పడకల ఇల్లు నాణ్యతతో నిర్మాణం అవుతుందని అన్నారు. వీటిపై సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సడలించి కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3 వేలు కాకుండా 5 వేలు ఇవ్వాలని, కలెక్టర్ నిర్వహిస్తారని తెలిపారని అది సంతోషమని అన్నారు. కలెక్టర్‌తో పాటు ఇన్చార్జి మంత్రితో కలిసి లబ్ధిదారులు ఎంపిక చేయాలని అంటున్నారని, పైరవీకార్లకు, దళారులకు, రాజకీయ ప్రయోజనాలు కాకుండా రాజకీయ నాయకులు జోక్యం చేసుకోకుండా పారదర్శకంగా అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అనుకునేదానికంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చినప్పుడు డబల్ బెడ్ రూమ్ మాదిరిగా లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాలని, పైరవీలకు గాని రాజకీయం చేయకుండా పారదర్శకంగా చేయాలని పేర్కొన్నారు. మూడు లక్షలు కూడా 5 దఫాలుగా ఇస్తామని చెప్తున్నారని, ఇచ్చే మూడు లక్షలు ఐదు దఫాలు అంటే పేదవాడు ఇల్లు ఎలా కట్టుకోవాలని, ఒక బిల్లు ముందే ఇవ్వాలని, ప్రారంభించాక రెండో బిల్లివ్వాలని, ఇల్లు కట్టిన తర్వాత బిల్ అంటే సాధ్యమయ్యే పని కాదని, ఐదు దఫాలు కాకుండా మూడు దఫాలుగా ఇచ్చే విధంగా చూడాలని, అది కూడా పనిచేసిన తర్వాతనే అధికారులు పర్యవేక్షణలో డబ్బులు ఇవ్వాలనే నిబంధన సరైంది కాదని, ఈ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం చుట్టుపక్కల ప్రభుత్వ స్థలాలు చాలా ఉన్నాయని, ఖమ్మంలో బతుకుతెరువు కోసం వచ్చిన వారు చాలామంది ఉన్నారని, వారు ఇంటి అద్దెలు కట్టలేక చాలామంది పేదలు ఉన్నారని, గ్రామాల్లో ఉపాధి లేక పట్టణాలకు వలస వచ్చారని, అలాంటి వారికి సొంత స్థలాలు ఇచ్చి ఈ పథకం కింద ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. శివాయిగూడెం రెవిన్యూ పరిధిలోని ఇందిరమ్మ సెకండ్, త్రీ లో సుమారు 3500 మందికి పట్టాలిచ్చి ఉన్నారని వారు ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారని, ఈ పథకం కింద వారికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలో ఇల్లు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి ఇళ్ల స్థలం ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. వీటిపై సీపీఎం ఆధ్వర్యంలో ఇటివల ఖమ్మం తాశీసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వేలాది దరఖాస్తులు వారికి అందజేయడం జరిగిందన్నారు. దరఖాస్తులు పరిశీలించి ఖమ్మం చుట్టుపక్కల రఘునాథపాలెం, వెలుగుమట్ల, ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని నిరుపేదలకు స్థలాలు ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి ఈ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నగరానికి 5 వేల సరిపోవని, కనీసం 10 వేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా మంత్రి జోక్యం చేసుకొని మూడు లక్షలు కాకుండా ఐదు లక్షలు ,కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇచ్చే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి గృహాలు నిర్మాణ చేసుకునే విధంగా ఒత్తిడి తెచ్చేందుకు అన్ని ప్రతిపక్షాలను కలుపుకొని పోరాటాలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ఈ నిబంధన సడలించి పేదవారికి ఇల్లు కట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ మంత్రి ఇటీవల ఖమ్మం నగరంలో పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చారని, వారికి కూడా ఈ పథకం వర్తించే విధంగా చేయాలన్నారు. అదేవిధంగా పట్టాలు ఇచ్చిన వారికి కూడా ఈ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ గృహలక్ష్మి పథకంలో కూడా స్లాబ్ కాకముందే అమౌంట్ ఇవ్వాలని, గతంలో ఇందిరమ్మ ఇల్లు లాగా అప్పులు చేసి ఇల్లు అమ్ముకునే పరిస్థితి రాకుండా చూడాలని, ముందుగా ఇస్తే పేదలకు ఉపయోగ ఉంటుందని ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులు వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రా శ్రీనివాసరావు, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, ఖమ్మం నియోజకవర్గ నాయకులు ఎస్కే మీరా సాహెబ్, రఘునాథపాలెం మండల కార్యదర్శి నవీన్ రెడ్డి, ఖమ్మం టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ పాల్గొన్నారు.



## పొన్నెకల్లు వద్ద పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు పైలాన్

### పనులను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**(కూసుమంచి-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుంచి ప్రారంభమై ఖమ్మం జిల్లా లో ముగుస్తున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు-తల్లంపాడు సమీపంలో పాదయాత్ర ముగింపు పైలాన్ ను నిర్మాణం చేస్తున్నారు. సుమారు 33 అడుగుల ఎత్తులో అమరవీరుల త్యాగఫలితం, పాదయాత్రతో రాష్ట్ర భవిష్యత్ కనిపించే విధంగా అద్భుతమైన పైలాన్ ను నిర్మాణం చేస్తున్నారు. ఈ పైలాన్ నిర్మాణ పనులను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావిద్, పుచ్చకాయల వీరభద్రం, టీపీసీసీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి తదితరులు పాల్గొని పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు.

## ఆన్లైన్ క్విజ్ పోటీని యువతులు సద్వినియోగం చేసుకోవాలి

- **పీసీసి సభ్యులు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు**
- **జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో మహిళా కార్యవర్గ సమావేశం**



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

నిరుద్యగ యువత, ఆసక్తి కలిగిన విద్యార్థులు రాజీవ్ గాంధీ ఆన్లైన్ క్విజ్ పోటీని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితారావు విజ్ఞప్తి చేశారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్షతన మహిళా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా పాల్గొన్న సునితరావు మాట్లాడుతూ.. బూత్ మండల స్థాయిలో కమిటీల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో రాష్ట్రంలో దేశంలో మహిళా లపై ఎన్నో దాడులు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళా సాదికారతకు ఎన్నో పథకాలు అమలు చేసిందని తెలిపారు. ప్రతి మహిళా కార్యకర్త కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీల పై యువతలో మహిళలకు అవగాహన కల్పించాలని సూచించారు. దీంతో పాటు మహిళా మండల అధ్యక్షురాళ్ళకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళా అభ్యున్నతికి కృషి సల్పిందని,మహిళలు స్వయంగా ఎదగటానికి ఎన్నో పథకాలు చేసిందని మహిళా రిజర్వేషన్ అమలు పరచిందని ప్రతి మహిళ రాబోవు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మహిళా రాష్ట్ర కో ఆర్డినేటర్ నీలం పద్మ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఏలూరి రజినీ, గుడిపుడి ఝాన్సీ,కామటాల రేణుక, దేవత దివ్య,పుష్ప, వినోధా, విజయలక్ష్మి అన్ని మండలాల మండల అధ్యక్షురాలు బ్లాక్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.